ప్రజల సహకారంతోనే సమగ్ర సర్వే

రామాయంపేటలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

- జిల్లా వ్యాప్తంగా 1600 మంది ఎన్యూమరేటర్లు,
- 2లక్షల 20వేల కుటుంబాలు, 170మంది సూపర్‌వైజర్లు
- ఎలాంటి తప్పులు దొర్లినా బాధ్యులు ఎన్యూమరేటర్లదే
- రామాయంపేట కులగణన సర్వేలో కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట, నవంబర్ 13 : కులగణన ప్రజల సహకారంతోనే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పకడ్బందీగా కొనసాగుతున్నదని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం రామాయంపేటకు విచ్చేసిన కలెక్టర్ పురపాలికలో 12 వార్డుల్లో జరుగుతున్న కులగణనను పరిశీలించి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలు, ఎన్యూమరేటర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1600 మంది ఎన్యూమరేటర్ల పట్టణ, గ్రామాల్లో సర్వేలు జరుపుతున్నారన్నారు. జిలాల్లో 2 లక్షల 20 వేల కుటుంబాలు ఉన్నాయన్నారు. 170 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకే సామాజిక కులగణన చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క నిరుపేదకు పథకాలు అందించేదే లక్ష్యంగా కులగణన చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 33 శాతం కులగణన జరిగిందన్నారు. మరో పది రోజుల్లో పూర్తిస్థాయి చివరి దశకు సర్వే ప్రక్రియ చేరుకుంటుందని తెలిపారు. సర్వేలో పనులు చేస్తున్న సూపర్‌వైజర్లు వెంటవెంటనే సమగ సమాచారం తెలుసుకోవాలన్నారు. కమిషనర్ దేవేందర్, తహసీల్దార్ రజినీ కుమారి, తదితరులు ఉన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి , నవంబర్ 13 : ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని సదాశివపల్లితో పాటు పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. ఏపీవో పున్యదాస్ పాల్గొన్నారు.

చెరువుల్లో చేపపిల్లల విడుదల

వెల్దుర్తి కుడిచెరువులో చేపపిల్లలను వదలుతున్న ఏఈవో

వెల్దుర్తి, నవంబర్ 13 : మండల కేంద్రమైన వెల్దుర్తి పరిధిలోని పలు చెరువుల్లో బుధవారం ఏఈవో వందన, మత్స్యకారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. వెల్దుర్తి కుడిచెరువులో 1.80 లక్షలు, వెల్దుర్తి శివారులోని దేవతల చెరువులో 1.85 లక్షల చేపపిల్లలను వదిలారు. చేపపిల్లలతో మత్స్యకారులు జీవనోపాధితో పాటు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఏఈవో వందన తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

పిల్లుట్లలో ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా

శివ్వంపేట, నవంబర్ 13 : శివ్వంపేట మండలం పిల్లుట్లలో ఇటీవల మృతిచెందిన కుర్రాల స్వామి, కొత్తపల్లి నర్సింహులు కుటుంబాలను మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్ గుప్తా పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు చింతస్వామి, గ్రామకమిటీ అధ్యక్షుడు బుర్ర ఆంజనేయులు గౌడ్, పిల్లి శివకుమార్, బబ్బురి వెంకటేశ్, బుర్ర పోచాగౌడ్, శ్రీనివాస్, కృష్ణ, గుల్లయ్య గారి రాములు, గుర్రాల శంకర్, డప్పు వెంకటేశ్, దాసరి భూమయ్య, తదితరులు ఉన్నారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శేషాచారి

నర్సాపూర్, నవంబర్13 : విద్యార్థులను ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషాచారి విద్యార్థులకు సూచించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల-తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల పురోగతిని ఉపాధ్యాయులతో చర్చించారు. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా విధానాన్ని, సమస్యలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషాచారి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోష్నాదేవి, హరీశ్, నాగరాజు, కళింగరెడ్డి, రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

మాత్రలు అందజేస్తున్న లయన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం

శివ్వంపేట, నవంబర్ 13 : శివ్వంపేట మండలం మగ్దుంపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రపంచ మధుమేహం దినం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ బాలానగర్, ఎలైట్ లయన్ డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవ జీవన శైలి మార్పులతో 30 ఏండ్లు దాటితే బీపీ, డయాబెటిక్ వ్యాధులు వస్తున్నట్లు ఎన్‌సీడీ స్క్రీనింగ్ సర్వేలో ప్రతియేటా 23 లక్షల మంది బీపీ, 12 లక్షల మంది షుగర్ వస్తున్నస్తు తేలిందన్నారు. ఆహారపు ఆలవాట్లు, వ్యాయామం వంటివి ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. దాదాపు 60 మందికి వైద్య పరీక్షలు చేసి తగిన మాత్రలు అందజేశారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ, హెల్తీఫుడ్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మంజుల, మాజీ సర్పంచ్ సోము అశోక్, జిట్టా రామకృష్ణ, లక్ష్మీకాంతారావు తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

టీకాలు వేస్తున్న సిబ్బంది

మెదక్‌రూరల్, నవంబర్ 13 : మెదక్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. మండల పశువైద్యాధికారి లక్ష్మణ్, వీఏ భాను చందర్, ఓఎస్ యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

తహసీల్ భవనాన్ని పరిశీలించిన ఆర్డీవో

తహసీల్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

నిజాంపేట, నవంబర్13 : నిజాంపేటలో నిర్మాణ దశలో ఉన్న తహసీల్ భవనాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి బుధవారం పరిశీలించారు. అన్ని హంగులతో త్వరలోనే తహసీల్ నిర్మాణ పనులు పూర్తిచేస్తూ మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని యజమాని మహేందర్‌కు సూచించారు డీపీవో యాదయ్య, ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీవో ప్రవీణ్, కార్యదర్శి నర్సింహులు, మాజీ ఎం పీటీసీ చింతల స్వామి, నాయకులు మహేందర్, నసీరొద్దీన్, వినోద్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్

నర్సాపూర్, నవంబర్ 13 : నర్సాపూర్ పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం బొంతపల్లికి చెందిన న్యూల్యాండ్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు జాబ్ మేళా నిర్వహించారు. రసాయనశాస్త్ర విభాగం, సెన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో ఫార్మా సంస్థ హెచ్‌ఆర్ వీరప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఈ జాబ్ మేళాను సద్వినియోగపరుచుకోవాలని సూచిం చారు. ఈ జాబ్‌మేళలో 120 మంది విద్యార్థులు ఫార్మా సంస్థ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేశ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ అందెప్ప, సమీరా, రుక్మిణి, అనిత పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో టెక్నీషియన్ ఉద్యోగాలు

రామాయంపేట, నవంబర్ 13 : 108 అంబులెన్సులో టెక్నీషియన్ ఉద్యోగాలకు అర్హులైన వారు తమ దరఖాస్తులతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఉమ్మడి 108 అంబులెన్స్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, అఫ్రోజ్ బుధవారం రామాయంపేట విలేకరులతో తెలిపారు. మెదక్ జిల్లాలో 108 అంబులెన్స్‌లోని టెక్నీషియన్ పోస్టుల నియామకానికి అర్హులైన వారు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. అర్హులైన వా రు తమ బయోడేటాతో నేరుగా గురువారం ఉదయం 10 గంటలకు మెదక్ పట్టణంలోని ఎంసీహెచ్ పిల్లికొట్టాల్ దగ్గర ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హతగల వారు తమ పూర్తి బయోడేటా సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న క్రీడలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 10వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు బుధవారం మూడో రోజు కొనసాగాయి. పలు అథ్లెటిక్స్ పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మాచవరం శివారులో తనిఖీ చేస్తున్న సిబ్బంది

మెదక్‌రూరల్, నవంబర్ 13 : వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రూరల్ ఏఎస్సై శివకుమార్ అన్నారు. మెదక్ రూరల్ పరిధిలోని మాచవరం శివారులోత నిఖీలు నిర్వహించారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన

అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు

చిన్నశంకరంపేట, నవంబర్13 : నీటి యాజమాన్య పద్ధతులపై సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీటి యాజమాన్య పద్ధతులపై విద్యా, వైద్య పశువైద్య తదితర అంశాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం చేగుంటలో నార్సింగి, చిన్నశంకరంపేట మండలాలకు చెందిన రైతులకు హెచ్‌డీఎఫ్ బ్యాంకు సౌజన్యంతో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నగేశ్, గౌతమ్, ఏఈవో మాధవి రైతులు పాల్గొన్నారు.

మానసికంగా ధృడంగా ఉండాలి

మెదక్ అర్బన్, నవంబర్ 13 : పిల్లలు మానసికంగా ధృడంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శికం సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలపై మానసిక ఒత్తిడి వల్ల కలిగే సమస్యలు గురించి వివరించారు. న్యాయవాదులు రామశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జితేందర్

బహిరంగ వేలంలో రైస్ మిల్లు విక్రయం

కొల్చారం తహసీల్‌లో రైస్ మిల్లు బహిరంగ వేలం నిర్వహిస్తున్న ఆర్డీవో మహిపాల్

కొల్చారం, నవంబర్ 13 : నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్ గుప్తా, సివిల్ సప్లై శాఖకు చెల్లించ వలసిన బకాయిల కింద అతడి స్థిరాస్తులను ప్రభుత్వం బహిరంగ వేలంలో విక్రయించింది. మండల పరిధిలోని వరిగుంతంలో గల శ్రీధర్ గుప్తా స్థిరాస్తులైన 3.20 ఎకరాల విస్తీర్ణంలో గల పండ్ల తోట, నిర్మాణంలో ఉన్న సీతారామాంజనేయ రైస్‌మిల్లును అధికారులు గతంలో మూడు సార్లు వేలం నిర్వహించగా, తీసుకోవడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ గఫార్ మియా బుధవారం మరోమారు వేలం నిర్వహించారు. ఈ వేలంలో పెద్దపల్లి జిల్లా రాంపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి శివ కుమార్ మొదటి స్థిరాస్తి పండ్లతోటను రూ. 1.76 కోట్లు, రెండో స్థిరాస్తి రైస్‌మిల్లు రూ.9.60 కోట్లకు వేలంలో దక్కించుకున్నట్లు తహసీల్దార్ గఫర్ మియా తెలిపారు. ఎస్సై మహ్మద్ గౌస్, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఆర్‌ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో పదో తరగతి మూల్యంకన కేంద్రం ఏర్పాటు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 13 : జిల్లా కేంద్రం మెదక్‌లో పదో తరగతి మూల్యంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు రాజగోపాల్ గౌడ్, ఎల్లం, లక్ష్మణ్ బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్‌లో పదో తరగతి మూల్యంకన కేంద్రం లేకపోవడంతో సంగారెడ్డి జిల్లాలోని బీహెచ్‌ఈఎల్‌కు ఉపాధ్యాయులు వెళ్లడం చాలా వ్యయ ప్రయాసకు గురవుతున్నారని ఎంపీకి వివరించినట్లు పేర్కొన్నారు.

దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

రామాయంపేట, నవంబర్ 13 : రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామంలోని దుర్గమ్మ గుడి నిర్మాణానికి దాత సివిల్ కాంట్రాక్టర్ రవీందర్‌రెడ్డి, మల్లిక దంపతులు భూమిపూజా కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి దంపతులు గ్రామంలోని పురాతన గుడిని పునరిద్ధరించేందుకు శ్రీకారం చుట్టారు. బుధవారం గ్రామస్తుల సమక్షంలోనే భూమి పూజా కార్యక్రమాలను చేపట్టారు. సివిల్ కాంట్రాక్టర్‌గా ఉన్న రవీందర్‌రెడ్డి గ్రామంలో పురాతన దేవాలయాన్ని పునరిద్ధరించాలనే ఆలోచనతో నిర్మాణం చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు తెలిపారు.

గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

సిద్దిపేట కలెక్టరేట్,నవంబర్ 13: ఈనెల 17,18న చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి ఆయన గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు,అదనపు కలెక్టర్లు,ఆర్సీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టం చేయాలన్నారు. తాగునీటి వసతి, కేంద్రాన్ని శానిటైషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తప్పా ఇతరులకు ముబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి,సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

రైస్‌మిల్లులో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

పెద్దశంకరంపేట, నవంబర్ 13 : కొనుగోళ్లలో రైతులక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు రావడంతో టా స్క్‌ఫోర్స్ అదనపు ఎస్పీలు ద్రో ణాచార్యులు, శ్రీధర్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. పెద్దశంకరంపేట మండలం ఉత్తులూర్ వద్ద ఉన్న సప్తగిరి రైస్‌మిల్‌లో బుధవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఎస్సైలు వెంకటేశ్వర్లు, సాం బశివరా వు, తహసీల్దార్ ప్రభాకర్, ఎఎస్‌వో సుదర్శన్‌రెడ్డి,పేట ఎస్సై శంకర్, ఎఎస్సై సునీత ఉన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

పరిశీలిస్తున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి

కౌడిపల్లి, నవంబర్ 13 : కౌడిపల్లి మండల పరిధిలోని కూకట్లపల్లి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సామెల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్రీహరితో పాటు పలువులు రైతులు ఉన్నారు.

నేటి నుంచి 57వ గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 13 : నేటి నుంచి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ తెలిపారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నమోదు చేయించాలని సూచించారు.

ఎంపీడీవోకు వినతి

ఎంపీడీవో దామోదర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట, నవంబర్13 : సమగ్రకుటుంబ సర్వేలో ఉపాధ్యాయులకు స్వేచ్ఛని ఇవ్వాలని కోరుతూ బుధవారం ఉపాధ్యాయులు ఎంపీడీవో దామోదర్‌కు వినతిపత్రాన్ని అందించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల పంపిణీ

సర్వీస్ పుస్తకాలను అందజేస్తున్న మండల విద్యాధికారి ధనుంజయ

అల్లాదుర్గం, నవంబర్ 13 : కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు బుధవారం సర్వీస్ పుస్తకాలు, ఎంప్లాయి ఐడీ కార్డులను మండల విద్యాధికారి ధనుంజయ అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంజ్యానాయక్, సత్యనారాయణ, కిష్టయ్య, నాగరాజు, అలిమొద్దీన్, రాజు, గోవర్ధన్, స్వప్న, స్రవంతి, లావణ్య, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి

అల్లాదుర్గం, నవంబర్ 13 : ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి ధనుంజయ సూచించారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ, 6వ, 9వ తరగతి విద్యార్థలకు గణితం సబ్జెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి అవతరణ దినోత్సవం

స్వామి వారి ఉత్సవమూర్తికి అభిషేకం చేస్తున్న భక్తులు

రేగోడ్, నవంబర్ 13 : ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 416 అవతరణ దినోత్సవాన్ని రేగోడ్ వీరబ్రహ్మేంద్ర మఠంలో బుధవారం నిర్వహించామని ఆలయ పూజారి శివ కుమార్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అభిషేకం, ప్రత్యేక పూజలు, డోలారోహణ, అన్నప్రసాద వితరణ చేశారు. అనంత రం భక్తులు భజనలతో స్వామి వారిని వేడుకున్నారు. మఠాధిపతి శివ కుమార్, ప్రధాన పూజారి కాశీనాథ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఒకరి మృతి

నిజాంపేట, నవంబర్ 13 : చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఒకరు మృతిచెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. నస్కల్ గ్రామానికి చెందిన శేఖర్ (48) విద్యుత్ మరమ్మతుల దినసరి కూలీ. ఈ క్రమంలో సెప్టెంబర్ 10న గ్రామంలో విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి వెన్నుముకకు తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు శేఖర్‌ను మొదటగా హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు, ఆతర్వాత నిజామాబాద్ ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానలకు తరలించారు. ఆరోగ్యం క్షీణించడంతో నస్కల్‌కు తీసుకురాగా, మంగళవారం రాత్రి శేఖర్ మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియలకు రూ. 10 వేలను మాజీ ఎంపీపీ సిద్ధిరాములు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

కలెక్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం..

వెల్దుర్తి, నవంబర్ 13 : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లగచర్లలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌జీటీయూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరికెల వెంకటేశం బుధవారం తెలిపారు. ప్ర భుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగంపై ప్రజలు, రైతులు దాడి చేయడం సరికాదన్నారు. ఎవరూ అధికారంలో ఉన్నా ఇలాంటి దాడులు జరగడం ఇబ్బందికరమని, ప్రజల తరపున ప్రభుత్వ పెద్దలకు వారధులుగా ఉండే అధికారులపై ప్రజలు విశ్వాసంతో ఉండాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్‌రూరల్, నవంబర్ 13 : మెదక్ మండలంలోని పాతూరు, మక్తాభూపతిపూర్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు, కరెంట్‌వైర్లు, స్తంభాలకు సంబంధించిన ఆయా పనుల కారణంగా గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని మెదక్‌ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్ బాబు తెలిపారు. ఈ మేరకు మెదక్ మండల పరిధిలోని సాతూరు, శమ్నాపూర్ గంగాపూర్, రాయిన్‌పల్లి, తిమ్మనగర్, మక్తా భూపతిపూర్ శివాయిపల్లి, గుట్టకిందిపల్లి, ఆయా గ్రామాల్లో గురువారం ఉద యం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి వరకు విద్యుత్ సరాఫరా నిలిపి వేయనున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా''
తేదీ: 25 నవంబర్ 2024న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	మెదక్ TG	xxxxxxxxxxxxx1138	రాసల అమర్‌నాథ్	115985.4	01 అక్టోబర్ 24	26.59	25.47
2	మెదక్ TG	xxxxxxxxxxxxx4299	ముడావత్ రమేష్	35002	25 అక్టోబర్ 24	7.4	6.6
3	మెదక్ TG	xxxxxxxxxxxxxx3036	అముల కిరణ్ కుమార్	334717.5	25 అక్టోబర్ 24	67.84	66.3
4	మెదక్ TG	xxxxxxxxxxxxxxx0674	మహ్మద్ బురాన్ ఉద్దీన్	90739	25 అక్టోబర్ 24	28.5	27.93
5	సంగారెడ్డి	xxxxxxxxxxxxxx1986	నీరుడి జైభవాని శంకర్	64047.95	25 అక్టోబర్ 24	15	14.7
6	సిద్దిపేట్	xxxxxxxxxxxxx1217	బోదాస్ పరశరాములు	95654	25 అక్టోబర్ 24	18.8	18.4
7	సిద్దిపేట్	xxxxxxxxxxxxx8303	మహమ్మద్ జాఫర్	107628	06 సెప్టెంబర్ 24	24.3	24.1
8	సిద్దిపేట్	xxxxxxxxxxxxxx4591	బర్రెంకల స్వామి	125180	05 ఆగస్టు 24	31.3	30.3
9	జహీరాబాద్	xxxxxxxxxxxxx1302	చిందనూరి విశాల్ రెడ్డి	186950	04 ఆగస్టు 24	35.2	32.7
10	జహీరాబాద్	xxxxxxxxxxxxx7164	సాయిరెడ్డి మేఘమాల	475691.5	04 ఆగస్టు 24	375.7	336
11	జహీరాబాద్	xxxxxxxxxxxxx3901	లోకేష్	962500.3	24 సెప్టెంబర్ 24	187.65	183.35
12	జహీరాబాద్	xxxxxxxxxxxxx2662	మహమ్మద్ వాసీమ్	1276016	25 అక్టోబర్ 24	302	293.3
13	జహీరాబాద్	xxxxxxxxxxxxx0001	మహమ్మద్ రషీద్	106417	25 అక్టోబర్ 24	29.9	28.7
14	జహీరాబాద్	xxxxxxxxxxxxx0099	కౌలన్ నారాయణ రెడ్డి	213749	15 మార్చి 24	39.9	38.9
15	జహీరాబాద్	xxxxxxxxxxxxxxx8536	అనుగుల విజయలక్ష్మి	329481	25 అక్టోబర్ 24	80.6	74.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్